శంకరాభరణ రాగము 29వ మేళకర్తరాగము ఆదితాళము

ప. సరోజదళనేత్రి హిమగిరిపుత్రి
నీపదాంబుజములే
సదా నమ్మినానమ్మా శుభమిమ్మా శ్రీమీనాక్షమ్మ ॥స

అ. పరాకుసేయక వరాదాయకి నీవలె
దైవము లోకములో గలదా
పురాణి శుకపాణి మధురకరవేణి
సదాశివునికి రాణి ॥స

చ. కోరి వచ్చిన వారికెల్లను
కోర్కెలొసగే బిరుదు గదా అతి
భారమా నన్ను బ్రోవ తల్లి
కృపాలవాల నే తాళజాలనే ॥స

చ॥ ఇందుముఖి కరుణించుమని
నిన్నెంతో వేడుకొంటిని నా
యందు జాగేల నమ్మ మరియాద
గాదు దయావతి నీవు ॥స

చ. సామగానవినోదిని గుణ
ధామ శ్యామకృష్ణ నుతే శుక
శ్యామలాదేవి నీ వేగతి రతి
కామకామ్యద కావనే నన్ను ॥స